రాగం: నటభైరవి

తాళం: ఖండచాపు

రాజీవనేత్రాయ రాఘవాయ నమో
సౌజన్య నిలయాయ జానకీశాయ

౧. దశరథతనూజాయ తాటకదమనాయ
కుశికసంభవయజ్ఞ గోపనాయ
పశుపతి మహాధనుర్భంజనాయ నమో
విశద భార్గవరామ విజయకరణాయ

౨. భరితధర్మాయ శూర్పణఖాంగ హరణాయ
ఖరదూషణాది రిపుఖండనాయ
తరణిసంభవసైన్య దక్షకాయ నమో
నిరుపమ మహావారినిధి బంధనాయ

౩. హతరావణాయ సంయమినాథ వరదాయ
అతులిత అయోధ్యాపురాధిపాయ
హితకర శ్రీవెంకటేశ్వరాయ నమో
వితత వావిలిపాటి వీరరామాయ